క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



ఈవోకు నగదు అందజేస్తున్న దాతలు

అరసవల్లి:అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు విశాఖపట్నానికి చెందిన బి.రమేష్‌నాయుడు, శ్రీలత దంపతులు రూ.1,00,116 విరాళాన్ని శనివారం ఈవో వి.హరిసూర్యప్రకాష్‌కు అందజేశారు. దాతల సహాయంతో జరుగుతున్న పనులను ఈవో వివరించారు. రూ.లక్షకు మించి విరాళాలను అందజేసిన దాతలకు విశిష్ట పర్వదినాల్లో డోనర్ పాసులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, అర్చకులు కిరణ్ శర్మ పాల్గొన్నారు.

పేదల కోసమే జగనన్న సురక్ష



ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: ప్రతి కుటుంబానికి మేలు చేసేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం మురపాక-2, కొత్తకుంకాం సచివాలయాల వద్ద శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, లావేరు, ఎచ్చెర్ల మండలాల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు రొక్కం బాలకృష్ణ, మాడుగుల మురళీధర్‌బాబా, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, మండల ఉపాధ్యక్షుడు గొర్లె సూర్యప్రకాష్, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ వి.విశ్వేశ్వరరావు, డీటీ నారాయణమూర్తి, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, సర్పంచ్ కలిశెట్టి భాస్కరరావు, నాయకులు లంకలపల్లి ప్రసాద్, దొండపాటి వాసు, చింతాడ భాస్కరరావు, దొండపాటి శివ, ఇసర్ల సూర్యారావు, లంకలపల్లి రమణ, కొన్ని పరసయ్య, కూనపు పోలీసు, పెరుమాళ్ల రమణ, మీసాల జగన్, కొన్ని గోపి, పెయ్యల లక్ష్మణరావు, తేనెల విద్యాసాగర్, రామినాయుడు, భాను, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రక్తదాతకు సత్కారం



రవికుమార్ సాహుని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్ : లయన్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సేవలందిస్తున్న నిరంతర రక్త సేవకుడు రవికుమార్ సాహు అని లయన్స్ సెంట్రల్ శ్రీకాకుళం చైర్మన్ నటుకుల మోహన్ అన్నారు. లయన్స్‌బ్లడ్ బ్యాంక్‌కు అత్యధిక బ్లడ్ యూనిట్లు అందించిన రవికుమార్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలో శనివారం రాత్రి 8:30 గంటల వరకు ముమ్మరంగా వాహనాల తనిఖీలు జరిగాయి. ఎస్పీ ఆదేశాల మేరకు విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఒకటో పట్టణ, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు బలివాడ గణేష్, నాగిరెడ్డి లక్ష్మణరావులు తనిఖీలు చేపట్టారు. ట్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, విత్‌ఔట్ లైసెన్సు, ఇన్సూరెన్సు, ర్యాష్ డ్రైవింగ్ తదితర కేసులు కట్టినట్లు చెప్పారు. ఒకటో పట్టణపరిధిలో ఆరు, రెండో పట్టణ పరిధిలో 30 కేసులు నమోదు చేశామని తెలిపారు. తనిఖీల్లో ఏఎస్‌ఐ రమణమూర్తి, హెచ్‌సీ రవికుమార్, రాంబాబు, పీసీ సూరి పాల్గొన్నారు.

ఉపనిషన్మందిరంలో ఆధ్యాత్మిక ప్రవచనం



వక్తను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో శనివారం శంకరాచార్యులు విరచిత వివేక చూడామణి గ్రంథంలోని ఆత్మ స్వరూప నిరూపణపై ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా వక్త నిష్టల నర్సింహమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో మందిర సభ్యులు పతంజలి శాస్త్రి, బాబూరావు, విశ్వేశ్వరరావు, మోహనరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

మహానేత సేవలు మరువలేనివి

- వైఎస్సార్ జయంతి వేడుకల్లో మంత్రి ధర్మాన, ఎమ్మెల్యే కిరణ్
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు



శ్రీకాకుళం రూరల్: కిల్లిపాలెంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



జి.సిగడాం: గడబపేటలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అన్నదానం చేస్తున్న కళింగ కోమటి సంఘ నాయకులు

రణస్థలం: పేదల సంక్షేమానికి జీవితాంతం పాటుపడిన మహనీయుడు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. రణస్థలంలోని జె.ఆర్.పురం పాతపోలీస్ స్టేషన్ సర్కిల్‌లో శనివారం వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, 108, ఉచిత విద్యుత్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, రొక్కం బాలకృష్ణ, మురళీధర్‌బాబా, మహంతి పెదరామినాయుడు, దన్నాన రాజీనాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మీసాల శ్రీనివాసరావు, మూగి శ్రీరాములు, కిల్లారి రమణ, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన అపర భగీరథుడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా కళింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు సౌజన్యంతో శనివారం సూర్యమహల్ కూడలిలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్పందించి వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కళింగ కోమటి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను, సంఘ నగర అధ్యక్షుడు ఊన్న నాగరాజు, బరాటం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం : మండలంలోని గెడ్డకంచరాం పంచాయతీ గడబపేట, కిట్లలపేట గిరిజన గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాజన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. సర్వేశ్వరపురం కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి మండల మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, జేసీ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, సర్పంచులు చందక సతీస్ పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, రాష్ట్ర బీసీ కార్పరేషన్ డైరెక్టర్ మామిడి బలరాం, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, కలిశెట్టి శాంతారావు, పరశరాపు మంగమ్మ, కుమరాపు రమేష్‌నాయుడు, పెద్ది శ్రీనివాసరావు, సర్పంచులు శ్రీనివాసరావు, రామారావు, రాంమూర్తినాయుడు, నాగభూషణనాయుడు, సూర్యనారాయణ, ఆదినారాయణ, రమణ, శ్రీను పాల్గొన్నారు

గార: పేదల సంక్షేమమే ధ్యేయంగా పలు పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని ఎంపీపీ, రాష్ట్ర అగ్రిమిషన్ మెంబర్ గొండు రఘురామ్ అన్నారు. శనివారం గారలోని వైఎస్సార్ జంక్షన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, పీస గోపి, రాష్ట్ర నాటక విభాగం అకాడమీ మెంబర్ ముంజేటి కృష్ణమూర్తి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మార్పు పృథ్వీరాజ్, కొయ్యాన నాగభూషణం, వమరవల్లి ఉదయభాస్కరరావు, ఊట అప్పలనాయుడు, బుద్దా ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు. శ్రీకూర్మంలో వైఎస్సార్ విగ్రహానికి బరాటం నాగరాజు, ఉప్పాడ రవి, ఆటో యూనియన్ నాయకులు నివాళులర్పించారు.

లావేరు: పెదలింగాలవలసలో వైఎస్సార్ సీపీ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో, అదపాకలో సర్పంచ్ గొర్లె శశికళ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు ఆధ్వర్యంలో, గురుగుబిల్లిలో రైతు భరోసా కేంద్రం వద్ద ఏవో మహేష్‌నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి జరిగింది. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, రణస్థలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పైడి శ్రీనివాసరావు, ధర్మవరం సర్పంచ్ అల్లు కన్నబాబు, మాజీ సర్పంచ్‌లు నడిమింటి కుమారి, శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, వట్టి సత్యనారాయణ, నాయకులు గొర్లె ప్రభాకర్‌నాయుడు, బాడిత రాంబాబు, మీసాల రామినాయుడు, మీసాల రమణ, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలినీ రెడ్డి, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, నాయకులు నాగిరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా రణస్థలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ఎం.వి.ప్రసాద్, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లా ఆనందరావుపాత్రుడు, నాయకులు మహంతి పెదరామినాయుడు, ఆకల శ్రీనివాసరావు, పిషిణి లక్ష్మణరావు, పల్లె లక్ష్మణ, దన్నాన శ్రీనివాసరావు, మీసాల శ్రీనివాసరావు, పిషిణి పెంటంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: రణస్థలం రైతు భరోసా కేంద్రం-1లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి వ్యవసాయాధికారి డి.వి జయ భాస్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి జోగినాయుడు, కోటి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.సునీత పాల్గొన్నారు.



రణస్థలం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



గార: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



లావేరు: అదపాకలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బల్లాడ హేమమాలినీరెడ్డి



రణస్థలం: సీహెచ్‌సీ రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సాయికుమార్

ప్రతి ఇంటికే సంక్షేమమే జగనన్న లక్ష్యం



అధికారులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గెడ్డకంచరాంలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే

జి.సిగడాం: రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం గెడ్డకంచరాం సచివాలయం పరిధిలో గడబపేట, రాజులపేట, ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 320 గృహాలకు వెళ్లి నాలుగేళ్ల పాలనలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి పథకం మంజూరు కాకపోతే వెంటనే సచివాలయంలో సంప్రదించాలన్నారు. అనంతరం స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గెడ్డకంచరాం – గడబపేట మధ్య గెడ్డపై వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు విన్నవించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చల, ఎంపీటీసీ సభ్యురాలు పరశరాపు మంగమ్మ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, కలిశెట్టి శాంతారావు, మామిడి లావణ్య, నక్క జగ్గారావు, వట్టి బసవరాజు, కంచు సూరమ్మ, కాయల పార్వతి, సూరాడ అప్పన్న, తొత్తడి రామారావు, వడిశ మహేశ్వరరావు, చిత్తిరి మోహన్, వాన వెంకటరమణ, మీసాల కన్నారావు, చందక సతీష్, పెద్ది శ్రీనివాసరావు, ఏఈఈలు కె.తిరుపతిరావు, బగాది భాగ్యలక్ష్మి, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, కూనిబిల్లి కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సత్కారం..

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా తనతో పాటు ఏడాది పాటు కార్యక్రమంలో పాల్గొంటున్న తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చల, మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈఈ కె.తిరుపతిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి, ఏఓ శ్రీనివాసరావు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ బి.యువరాజ్, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, ఏపీఎం కృష్ణను ఎమ్మెల్యే సత్కరించారు.

రోటరీ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



నూతన అధ్యక్షురాలు గీతాశ్రీకాంత్‌తో కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: రోటరీ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలని రోటరీఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ మల్లా వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళంలోని ఓ హోటల్లో శనివారం రోటరీ క్లబ్ శ్రీకాకుళం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. 2023- 24 సంవత్సరానికి రోటరీక్లబ్ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ యార్లగడ్డ గీత శ్రీకాంత్, కార్యదర్శిగా అన్నెపు అనంతరావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎన్.విజయ్‌కుమార్, కోశాధికారిగా పేర్ల అభినవ్, సంయుక్త కార్యదర్శిగా బరాటం శ్రీనివాస, రోటరీ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులుగా దేవరశెట్టి శివశంకర్, క్లబ్ మెంటార్‌గా సివి రాజులు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా వి.సంతోష్‌కుమార్, పోలియో చైర్‌గా ఎంఆర్‌కే దాస్, మెంబర్షిప్ చైర్‌గా నాతాడ వెంకట్రావు, పబ్లిక్ ఇమేజ్ చైర్‌గా డాక్టర్ మంత్రి వెంకటస్వామి, ఆన్‌లైన్‌టూల్స్ చైర్‌గా వారణాసి సందీప్, ఉమెన్ ఎంపవర్మెంట్ చైర్‌గా దుంపల అరుణ హరి, సర్వీస్ ప్రాజెక్ట్స్ చైర్‌గా ముని శ్రీనివాస్, మెడికల్ డైరెక్టర్‌గా కెల్లి చినబాబు, కమ్యూనిటీ సర్వీసెస్‌కు చిత్తూరు నాగేశ్వరరావు, ఒకేషనల్ అవార్డ్స్ చైర్‌గా సప్పటి వసంతరావు, యూత్ సర్వీసెస్ చైర్‌గా టి.మణికంఠ, అంతర్జాతీయ సేవలు సల్లా అప్పారావు (జైశ్రీరామ్), ఫెలోషిప్ చైర్‌గా కందుల నవీన్ కుమార్, సార్జంట్ ఎట్ ఆర్మ్స్‌గా తిర్లంగి రమేష్ ఎన్నికయ్యారు. వీరందరూ రోటరీ డిస్ట్రిక్ట్ 3020 జిల్లా నూతన గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు (దత్త), సహాయ గవర్నర్ కేటీ నాయుడు ఆధ్వర్యంలో సేవలందించనున్నారు.

రూ.కోటి నిధులతో కిల్లిపాలెం అభివృద్ధి

- రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి ధర్మాన



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: కోటి రూపాయలతో కిల్లిపాలెం గ్రామాన్ని మరింత సుందరంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు తంగి శ్రీపతి, తంగి రవి, తంగి ఈశ్వరరావుల అధ్యక్షతన కిల్లిపాలెంలో శనివారం రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ముందుగా వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కిల్లిపాలెం గ్రామానికి 40 అడుగుల రోడ్డు మంజూరైందన్నారు. కునుకుపేటలో లోఓల్టేజ్ సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ పాలనపై ప్రతిపక్షాలు మాటలు అర్థరహితంగా ఉన్నాయన్నారు. చంద్రబాబు మాటలు నమ్మవద్దన్నారు. ఈ నెల 22న కిల్లిపాలెంలో జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేషు, వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సురిబాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, జెడ్పీటీసీ రుప్ప దివ్య, జిల్లా పంచాయతీ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుండ కృష్ణ, మాజీ డీసీఎంఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణమూర్తి, తంగి చంద్రశేఖర్, అల్లు లక్ష్మీనారాయణ, ఎం.వి.స్వరూప్, సాధు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కరపత్రాలు అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. కిల్లిపాలెంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబు మరోసారి మాయమాటలతో మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు నమ్మవద్దన్నారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తంగి శ్రీపతి, తంగి రవి, తంగి చంద్రశేఖర్, తంగి ఈశ్వరరావు, అల్లు లక్ష్మీనారాయణ, అంబటి శ్రీనివాసరావు, మూకళ్ల తాతబాబు, చిట్టి రవికుమార్, యజ్జల గురుమూర్తి, మూకళ్ల జయానంద్, బొబ్బాది చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి



పెదలింగాలవలసలో రక్తదాన శిబిరం

లావేరు: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. వైఎస్సార్ జయంతి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ జన్మదినం సందర్భంగా లావేరు మండలం పెదలింగాలవలసలో వైఎస్సార్ సీపీ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అప్పలనాయుడుతో పాటు 48 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్యకుమార్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, రణస్థలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పైడి శ్రీనివాసరావు, ధర్మవరం సర్పంచ్ అల్లు కన్నబాబు, ఉప సర్పంచ్ ఙబొబ్బాది గోవింద్, వార్డు మెంబరు ఇప్పిలి కృష్ణ, మాజీ సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, వట్టి సత్యనారాయణ, తేనేల సురేష్‌కుమార్, పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వరరావు, నాయకులు పట్నాన పారంనాయుడు, లుకలాపు సూర్యనారాయణ, లంకలపల్లి రమణ, పెరుమాళ్ల రమణ, మీసాల నారాయణరావు, పతివాడ గురునాయుడు, తరిగొప్పుల శ్రీనివాసరావు, పైడి రాంబాబు, చందక నాగరాజు, జగ్గురోతు రాము, బొబ్బాది అప్పలనాయుడు, శ్రీనివాసరావు, కొమ్మూరు మోహనరావు, ఇప్పిలి శ్రీనివాసరావు, యుంగదర్, తవిటినాయుడు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని రోటరీక్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన అధ్యక్షుడు వై.మురళీమోహన్ అన్నారు. అంతర్జాతీయ రోటరీక్లబ్ ఆదేశాల మేరకు శనివారం శ్రీకాకుళం ఏఎస్ఎన్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌తో పాటు కాలుష్యరహిత సమాజాన్ని అందించేందుకు అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె.టి.నాయుడు, రోటరీక్లబ్ కార్యదర్శి కె.ఎస్.వి.దుర్గారావు, సీనియర్ సభ్యులు వరదా కొండబాబు, డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, అన్నెపు సత్యనారాయణ, మండా నాగేశ్వరరావు, కోరాడ వైకుంఠరావు, ఐ.కె.రావు, కె.నాగేశ్వరరావు, అంధవరపు రఘురాం, పొట్నూరు శ్రీనివాసరావు, ఎన్.వి.భాస్కరరావు, నటుకుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.